క్లుప్తంగా

గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు



హన్మకొండ అర్బన్: తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లాకు చెందిన నలుగురికి చోటు కల్పించారు. కార్యాలయ కార్యదర్శిగా ఐఅండ్‌పీఆర్‌కు చెందిన కిరణ్మయి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ కిరణ్‌కుమార్ గౌడ్, పబ్లిసిటీ సెక్రటరీగా ఇంటర్మీడియేట్ విద్య ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, కల్చరల్ సెక్రటరీగా కోల రాజేష్‌కుమార్ ఎన్నికయ్యారు. వారిని రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్మోహన్ రావు అభినందించారు.

కల్పనాదేవికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కేయూలోని ఫార్మసీ కళాశాల పరిశోధకురాలు జి.కల్పనాదేవికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. డెవలప్‌మెంట్ ఆఫ్ న్యూ ఆక్సిజన్ అండ్ నైట్రోజన్ కాంటైనింగ్ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్ ఫర్ యాంటి ఇన్ఫ్లమేటరీ యాక్టివిటీ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కల్పనాదేవికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి రాజేందర్ తెలిపారు.

రైల్వే డివిజన్ సెక్రటరీకి సన్మానం

కాజీపేట రూరల్: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రటరీగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికై కాజీపేట జంక్షన్‌కు వచ్చిన పి.రవీందర్‌ను మజ్దూర్ యూనియన్ కాజీపేట టెక్నికల్ బ్రాంచ్ నాయకులు శనివారం సన్మానించారు. చైర్మన్ రాజు, ఆఫీస్ బేరర్లు జి.రాజు, ప్రశాంత్, సదాశివ్, యూత్ ప్రెసిడెంట్ విజయ్, రఫీ, అక్బర్, యూత్ కన్వీనర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



మడికొండ: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఓ పేద కుటుంబానికి మడికొండ పోలీసు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జయరాజ్ శనివారం నిత్యావసర సరుకులు అందజేశారు. మడికొండ గ్రామానికి చెందిన శ్రీరామోజు నాగమణి కుటుంబానికి నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేశారు.

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



హసన్‌పర్తి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పలివేల్పులలోని అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో సందీప్‌యాదవ్, గట్టు భరణికుమార్, బోయిని విశాల్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



హన్మకొండ అర్బన్: ప్రభుత్వ భూములను కాపాడి నిలువ నీడలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు కలెక్టరేట్ ఎదుట కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి శనివారం ఆందోళన చేశారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, బొట్ల చక్రపాణి, జంపాల రమేష్, తొట్టె మల్లేశం, సంటి రవి పాల్గొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ



హన్మకొండ అర్బన్: ప్రగతినగర్ శ్రీవెంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీ ప్రతివాడి భయంకర అప్పన్ కృష్ణన్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందించిన రూ.25 వేల విలువైన క్రీడా పరికరాలను ఐసీడీఎస్ పీడీ జయంతి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఫౌండర్ డాక్టర్ సుధ, డాక్టర్ రమ, డాక్టర్ రవీందర్, తిరుపతిరావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

కేయూ క్యాంపస్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కేయూ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్‌ఆర్‌ఎం విభాగం అధిపతి ప్రొఫెసర్ పెదమల్ల శ్రీనివాస్‌రావు అన్నారు. ఈమేరకు విభాగంలోని పరిసరాలను విద్యార్థులు శనివారం శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, చీకటి శ్రీను, ఉమాశంకర్, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సాధన చేస్తేనే సులువు

- గణితంపై భయం వీడాలి
- ఆసక్తి పెంచుకుంటే మంచి భవిష్యత్
- నేడు గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి



శంభునిపేటలో విద్యార్థుల గణిత ప్రదర్శన

ఖిలా వరంగల్: లెక్కలు లేకుంటే.. బతుకే లేదు. శాస్త్రం, సాంకేతికం, నిత్య జీవితం ఇలా ప్రతీది గణితంలో మిళితమై ఉంటాయి. కంప్యూటర్ లేనిదే ఏపనీ జరగనే ఈ రోజుల్లో.. కంప్యూటర్ సైన్స్ కూడా గణితంపైనే ఆధారపడింది. విద్యార్థి జీవితంలో క్లిష్టంగా భావించే లెక్కలను నేర్చుకోవడంలో కాసింత దృష్టి పెడితే చాలు సులభంగా అవగాహన చేసుకోచ్చు. సాధారణ సబ్జెక్టుల్లా బట్టీ పడితే గణితం ఒంటబట్టదు. ఆ భయం విద్యార్థుల్లో అయిష్టాన్ని పెంచుతుందని గణిత శాస్త్ర ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో కూడికలు, తీసివేతలు, భాగాహారాలు చేయలేక కాలిక్యులేటర్, కంప్యూటర్లపై ఆధారపడాల్సి వస్తుంది. ఏదేమైనా మిగిలిన సబ్జెక్టుల మాదిరిగా గణితాన్ని నేర్చుకోలేం. కానీ, సాధన ద్వారా గణితాన్ని సులువుగా నేర్చుకోవచ్చని గణిత ఉపాధ్యాయులు అంటున్నారు. డిసెంబర్ 22న గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ప్రభుత్వం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం నిర్వహిస్తోంది.

ఒక్కటో తరగతి నుంచే నేర్పాలి

గణితంలో అభ్యాసన ప్రక్రియలైన కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు ఒక్కటో తరగతి నుంచే నేర్పాలి. జిల్లాలోని చాలా పాఠశాలల్లో తర్ఫీదు అంతంత మాత్రంగానే ఉంటోంది. లెక్కలు చెప్పామా.. హోంవర్క్ ఇచ్చామా అనే రీతిలో బోధన సాగుతుండటంతో విద్యార్థులు గణితంపై సరైన పట్టు సాధించలేక పోతున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు గణితాన్ని ఏ మేరకు అభ్యాసనం చేస్తున్నారోనన్న దానిపై గణిత ఉపాధ్యాయులు దృష్టి సారించడం లేదు. దాంతో ప్రాథమిక విద్యను దాటి ఉన్నత పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులు కనీస పరిజ్ఞానం లేక సతమతమవుతున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల పరిజ్ఞానాన్ని పరీక్షించాలి. ఇంటి వద్ద సాధన చేసేలా చూడాలి. దీనితో గణితమంటే భయం వీడి, ఆసక్తి పెరిగేందుకు, ఉన్నత స్థానానికి చేరుకునేందుకు దోహదపడుతుంది.

చిట్కాలతో బోధిస్తున్నాం..



గణితంలో ప్రాథమిక దశలో చిట్కాలు, గేయాల ద్వారా బోధన సాగిస్తున్నాం. ఎవరికి వారు స్వయంగా నేర్చుకునేదే గణితం. విద్యార్థి లోపాన్ని గుర్తించి అధ్యాసన ప్రక్రియలపై పట్టు వచ్చేలా తర్ఫీదు ఇస్తున్నాం.

– శైలేంద్రకుమార్, హెచ్‌ఎం, గణిత ఉపాధ్యాయుడు, మధ్యకోట ప్రభుత్వ పాఠశాల

గణితంపై భయం పోగొడుతున్నాం



ప్రాథమిక స్థాయి నుంచే గణితంపై విద్యార్థులకు భయం పోగొడుతున్నాం. నిజజీవితంలో సమస్యల పరిష్కారంలో గణితంలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. పాఠశాల స్థాయిలో గణిత మేళాలు నిర్వహిస్తూ భయం తొలగిస్తున్నాం. భయాన్ని దూరం చేసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాం.

– శారదాబాయి, హెచ్‌ఎం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రంగశాయిపేట

శ్రీనివాస రామానుజన్ జయంతి

శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని నగర వ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో గణిత ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. **– సాక్షి నెట్‌వర్క్**



దర్గా ప్రభుత్వ పాఠశాలలో రామానుజన్ జయంతిలో హనుమకొండ డీఈఓ వాసంతి, ఉపాధ్యాయులు



ఖిలా వరంగల్: ఏకశిల డీజి స్కూల్‌లో..



హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



దేశాయిపేటలోని ఒయాసిస్ పాఠశాలలో ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న కేయూ ప్రొఫెసర్ రాజ్‌కుమార్



హనుమకొండ జులైవాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎగ్జిబిట్లు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నాణ్యమైన విద్యతోనే సమ సమాజం

- ఇఫ్లూ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వికాస్



వికాస్‌ను సన్మానిస్తున్న సంఘాల బాధ్యులు

విద్యారణ్యపురి: పల్లెల్లో నాణ్యమైన విద్యతోనే సమ సమాజం ఏర్పడుతుందని హైదరాబాద్‌లోని ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) విద్యార్థి సంఘం అధ్యక్షుడు పోరిక వికాస్ అన్నారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు తాడిశెట్టి క్రాంతికుమార్ అధ్యక్షతన పోరిక వికాస్‌ను శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో జన్మించి ఇఫ్లూ యూనివర్సిటీలో ప్రవేశం సాధించి, విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా పోరిక వికాస్ ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, వీరస్వామి, అధ్యాపకులు శాగంటి మంజుల, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ వైస్ చైర్మన్ పటేల్ వనజ, వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, ట్రైబల్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షుడు పోరిక ఉదయ్‌సింగ్ నాయక్, వివిధ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పండ్ల మార్కెట్‌లో హమాలీ కూలిరేట్లు పెంచాలి



వరంగల్: వరంగల్ లక్ష్మీపురం పండ్ల మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు కూలిరేట్లు పెంచి అగ్రిమెంట్ చేయాలని హమాలీ యూనియన్ నాయకులు బోగి సురేష్, మచ్చ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు పండ్ల మార్కెట్ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు సాంబయ్య, అసోసియేషన్ సభ్యులకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతీ రెండేళ్లకోసారి పెంచుకునే హమాలీ కార్మికుల కూలిరేట్ల అగ్రిమెంట్ ఈనెల 30తో ముగుస్తున్నందున తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యాపారులు, యూనియన్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, చేరాలు, శ్రీను, రాజు, రాజయ్య, ప్రభాకర్, రాము, సత్యం, రాజేశ్వర్‌రావు, సదయ్య పాల్గొన్నారు.

నేటి కదనభేరిని విజయవంతం చేయాలి



కాజీపేట: మాట్లాడుతున్న జీవన్ కుమార్

కాజీపేట: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఇస్లామియా మైదానంలో ఆదివారం చేపట్టిన కాకతీ కదనభేరిని విజయవంతం చేయాలని సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్ పిలుపునిచ్చారు. కాజీపేట మీడియా పాయింట్ ఆవరణలో కదనభేరి వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థితప్రజ్ఞ, ప్రధాన కార్యదర్శి కల్వాల శ్రీకాంత్, నరేష్ గౌడ్, లింగమూర్తి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కేయూ క్యాంపస్: టీసీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో కాకతీ కదనభేరిని ఈనెల 22న మధ్యాహ్నం 3గంటలకు వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానం నిర్వహించనున్న బహిరంగ సభకు తరలిరావాలని ఆయా ఉద్యోగుల సంఘం బాధ్యులు పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కేయూ ఎన్‌జీఓ సంఘం జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి, ఉద్యోగులు దామోదర్, సృజన, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో క్రిస్మస్ వేడుకలు



కేయూ క్యాంపస్: హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం ప్రీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, పాలకమండలి సభ్యులు డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్ర రాజు, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేష్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలి

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



కాజీపేట: రివైవల్ చర్చిలో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

హన్మకొండ చౌరస్తా: సర్వమానవ సమానత్వం, శాంతి, సహనం, ప్రేమ, కరుణ, సందేశం అందించి, ఆచరించిన ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సూచించారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో శనివారం క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్‌చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే శాంతి పరిఢవిల్లుతుందని వివరించారు. కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి మోసెస్‌పాల్ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ఎంవీ.రాజు, ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, డాక్టర్స్ సెల్ జిల్లా చైర్మన్ డాక్టర్ శ్రవణ్‌కుమార్, బిషప్‌లు డాక్టర్ జోహన్ మార్కండేయ, డాక్టర్ నిరంజన్ బాబు, డాక్టర్ ఐజాక్, డాక్టర్ కొర్విన్ పాల్గొన్నారు.

మినీ క్రిస్మస్ వేడుకలు ప్రారంభం

కాజీపేట: కాజీపేట 49వ డివిజన్ దర్గా కాజీపేట రోడ్డులో ఉన్న రివైవల్ క్రిస్టియన్ సెంటర్‌లో మహిళల క్రిస్మస్ వేడుకలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శనివారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పాస్టర్లు కురియన్, గ్రేసి కురియన్, కార్పొరేటర్ మానస, ఎంవీ రాజు, సమత తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం



కమిషనర్‌కు కేక్ తినిపిస్తున్న మేయర్ సుధారాణి

- మేయర్ గుండు సుధారాణి

వరంగల్ అర్బన్: ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో జేఏసీ కోశాధికారి స్వర్ణన్ రాజు ఆధ్వర్యంలో శనివారం జరిగిన వేడుకలకు నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బల్దియా పరిధిలోని 66 డివిజన్లలోని చర్చిలకు లైటింగ్, శానిటేషన్ సౌకర్యాల కల్పనతో పాటు కనీస మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో దైవ సందేశకుడు డాక్టర్ కే.కురియన్, జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేష్, వర్కింగ్ అధ్యక్షుడు రాజారపు భాస్కర్, ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, డీఎఫ్ఓ శంకర్‌లింగం, పీఆర్ఓ అయాబ్ అలీ, ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు మేకల దేవేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ధ్యానం పురాతనమైన విధానం



కోట శిల్పాల ప్రాంగణంలో ర్యాలీలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు

హసన్‌పర్తి: దేశంలో ధ్యానం పురాతనమైన విధానమని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని హసన్‌పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవనం ఎదుగుదలకు తోడ్పడి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. సమావేశంలో హెచ్‌ఎం ఆకుతోట రాంబాబు, ఉప ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని నిర్వహించారు.

కాజీపేట ట్యాంక్‌బండ్‌పై..

కాజీపేట: కాజీపేట 61వ డివిజన్ వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన వరల్డ్ మెడిటేషన్ డే వేడుకలను శనివారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ పాల్గొనగా, ఆధ్యాత్మిక గురువు సంజీవ్ ఉత్సవాలను ప్రారంభించారు. ధ్యానం చేయడం వల్ల కలిగే ఫలితాలను సంజీవ్ గురుజీ వివరించారు.

కోటలో ధ్యాన దినోత్సవం

ఖిలా వరంగల్: మధ్యకోట శిల్పాల ప్రాంగణంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ మాస్టర్ శోభ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమతో పాటు చందర్, శ్రీనివాస్, విశ్వనాథం, బోగి సురేష్, ప్రతాప్, అమృత్, కృష్ణ, కల్పన, శేషాద్రి, నళిని, ప్రియ, గోపిక, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా రవీందర్

వరంగల్: వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సంగెం ఎంపీడీఓ కె.రవీందర్, ప్రధాన కార్యదర్శిగా రాయపర్తి ఎంపీడీఓ జి.కిషన్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా సీఈఓ రాంరెడ్డిని కలిసి ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా సీఈఓ రాంరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి జిల్లాకు పేరు తేవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ నూతి వసుమతి, ఎంపీడీఓలు శ్రీవాణి, వెంకటరమణ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అలయన్స్ క్లబ్ ప్రతినిధులు


రామన్నపేట: ఇటీవల వివిధ సామాజిక రంగాల్లో సేవలందిస్తూ అవార్డు పొందిన గ్రహీతలకు అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్, అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ చైతన్య క్లబ్‌లు సంయుక్తంగా కొత్తవాడలోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ భవనంలో శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్ జాతీయ అవార్డు అందుకున్న చిప్ప వెంకటేశ్వర్లు, భారత సేవారత్న అవార్డు అందుకున్న అల్లె కుసుమ లింగమూర్తి, అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం వరంగల్ అధ్యక్షుడిగా ఎన్నికైన గజ్జెల ఓంకార లింగం శాస్త్రిని సన్మానించినట్లు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ లింగమూర్తి, అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు దోమల నాగేందర్ వివరించారు. కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పెండెం మానస, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ పెంట కుమార్, కోర్ కమిటీ మెంబర్ ఆడెపు రవి, డిస్ట్రిక్ట్ మైక్రో కేబినెట్ మెంబర్ పరికిపండ్ల రాంబాబు, జోనల్ చైర్మన్ ఎండి.దస్తగీర్, క్లబ్ లీడర్స్ పోరండ్ల సతీష్ కుమార్, గాదె రాధిక, చిప్ప లక్ష్మి, మేరుగు సుజాత, తాటిపాముల స్రవంతి, గజ్జెల కావ్య, మంజుల, కుసుమ వాణిశ్రీ, జ్యోతి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వెనక్కి వెళ్లిన నిధులను తీసుకొచ్చారు

హసన్‌పర్తి: స్మార్ట్ సిటీ కింద 66వ డివిజన్‌కు విడుదలైన నిధులు వెనక్కి వెళ్లగా ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కడియం కావ్య ప్రత్యేక చొరవ చూపి వాటిని తిరిగి తీసుకొచ్చారని మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు అన్నారు. హసన్‌పర్తిలోని అమిత్‌గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు వీసం సురేందర్‌రెడ్డితో కలిసి వెంకటేశ్వర్లు మాట్లాడారు. మూడేళ్ల క్రితమే స్మార్ట్‌సిటీ కింద నిధులు విడుదలైనట్లు చెప్పారు. పనులు చేపట్టకపోవడంతో అవి వెనక్కి వెళ్లాయని గుర్తుచేశారు. అయితే, బీజేపీ నాయకులు మాత్రం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి డివిజన్‌కు నిధులు కేటాయించినట్లు పేర్కొనడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో దేవస్థాన డైరెక్టర్ ఆరెల్లి వెంకటస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్‌లు రవి, బల్సుకూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పుల్లా రవి, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్రె కిరణ్, నాయకులు కోడెల మురళి, సంపత్ పాల్గొన్నారు.

తాళ్ల పద్మావతిలో టాస్క్ ల్యాబ్ ప్రారంభం



కాజీపేట: కాజీపేట మండలం సోమిడి గ్రామ శివారులోని తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సహకారంతో సాప్ ఇండియా ఎడ్యునెట్ ఫౌండేషన్ రూ.25 లక్షల వ్యయంతో ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, ఫౌండేషన్ సభ్యులు అప్సర్ పాషా, టాస్క్ రీజినల్ మేనేజర్ సుధీర్, కళాశాల డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, రామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వేలు, అజిత్‌కుమార్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై అయ్యప్పల ఇరుముడి

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులు స్వయంభూ లింగానికి శనివారం అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరిహర క్షేత్రం శబరిమలై బయలుదేరారు. కార్యక్రమంలో గురుస్వాములు శ్రీను, దండిగం సతీష్‌కుమార్, ఒర్సు యాకయ్య, శివశంకర్, పల్లపు నర్సింగ్, కుమారస్వామి, వంశీ మండల దీక్షపూర్తి చేసుకొని దర్శనానికి తరలివెళ్లారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కాజీపేట అర్బన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఏసీపీ సత్యనారాయణ సూచించారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల్లో ఏసీపీ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ సీతారెడ్డి, ఎస్సైలు రామారావు, ఉమాకాంత్, ఎంఈఓ బండారి మనోజ్‌కుమార్, పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, చేతన్, రాజేశ్వర్‌రెడ్డి, పద్మాకర్, వెంకటేశ్వర్లు, శివ, కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

మామునూరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పరకాల ఏసీపీ సతీష్‌బాబు సూచించారు. స్పోర్ట్స్ డే సందర్భంగా వరంగల్ ఉర్సుగుట్ట తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్లు తాళ్ల వరుణ్, వైష్ణవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తగరం స్వర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

వరంగల్ చౌరస్తా: నల్లగొండ పట్టణంలో ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వరంగల్, ఖిలా వరంగల్ మండల శాఖల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు వరంగల్‌లో మహాసభల వాల్‌పోస్టర్లను శనివారం విడుదల చేశారు. మండల విద్యాశాఖాధికారి జి.అశోక్, జిల్లా కార్యదర్శి నామోజు శ్రీనివాస్, పి.కుమారస్వామి, వరంగల్, ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు డి.రవీందర్, రామరాజు, ప్రధాన కార్యదర్శులు వి.నరసింహారావు, బి.శ్రీనివాస్, కార్యదర్శి, హరిప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు

ఖిలా వరంగల్: వరంగల్ – నర్సంపేట రోడ్డు తెలంగాణ జంక్షన్‌లో శనివారం స్కూటీని లారీ ఢీకొనడంతో స్కూటీపై వెళ్తున్న సంగీత, ఆమె తల్లి కోమలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బొంత కృష్ణ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ రమేష్ చంద్‌రానాక ప్రవేశ్‌పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

అమిత్ షాను బర్తరఫ్ చేయాలి



హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌ను అవమానించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సారంపల్లి వాసుదేవరెడ్డి, బొట్ల చక్రపాణి, గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, డి.తిరుపతి, ఎల్.దీప, కాడబోయిన లింగయ్య, డి.భాను నాయక్, స్టాలిన్, ఎం.రమ, కె.కుమార్, వి.రాజు, టి.మల్లేశం, యాకయ్య, ఎన్.విజేందర్, మల్లయ్య, కే.సుదర్శన్ పాల్గొన్నారు.

కాజీపేట డీజిల్ కాలనీలో నిరసన

కాజీపేట రూరల్: కేంద్ర హోంమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర నాయకుడు లింగాల ఇమ్మానియేల్ డిమాండ్ చేశారు. కాజీపేట డీజిల్ కాలనీలో శనివారం నిరసన తెలిపారు. బీసీ సంఘం నాయకులు రాజారపు యాదగిరి, మల్లేష్, మాదవరెడ్డి, ధనరాజ్, షెడ్యూల్డ్ కులాల నాయకులు బొడ్డు దేవయ్య, బట్టు సమోదర్, కొండ్ర తిరుపతి, రామగిరి శ్రీనివాస్, బొబ్బిలి రవి, జవాజీ నరేందర్, సామేలు, మోహన్‌రావు, మల్లయ్య, పి.గోపి, నాగరాజు పాల్గొన్నారు.

వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో..

వరంగల్ చౌరస్తా: అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేణుకుంట్ల శివకుమార్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు జన్ను వివేక్, బొబ్బిలి, బొట్ల ప్రసాద్, కలకోట్ల యాకూబ్, వెంకటాద్రి, సన్నీ, దాసరి రాజేష్, కేశపాక రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలై యాత్రకు తరలిన అయ్యప్పలు

కాజీపేట రూరల్: కాజీపేట డీజిల్‌కాలనీలోని అయ్యప్ప మాలధారులు శబరిమలై యాత్రకు తరలివెళ్తున్నట్లు గురుస్వామి గిరిమిట్ల రాజేశ్వర్‌రావు తెలిపారు. డీజిల్‌కాలనీ అయ్యప్ప సొసైటీ ఆధ్వర్యంలో 40మందికి గురుస్వామి భాస్కర్‌రెడ్డి సమక్షంలో గురుస్వామి శివశంకర్ ఇరుముళ్లు కట్టారు.